ఎక్కువ కష్టపడినట్లుంది. శెలవులకు మాఊరికి బయలుదేరాం నేనూ మారావు. రైల్లో తూ, చా, తప్పకుండ వాడిస్టోరీఅంతా చెప్పాను. వాడిమాటల ధోరణిబట్టి చూస్తేచాలా పశ్చాత్తాప పడుతూన్నట్టు గ్రహించాను నేను. ఓమోస్తరుగా నేను వాడినిఓదార్చాను. ఇంటికిచేరడం, రావుమంచంఎక్కడం ఇంచుమించుగా ఒక్కసారే జరిగాయి. అలాజబ్బుతోవున్న రావుని చూచేటప్పటికి-చెప్పితే నమ్మరుగాని-నిజంగా ఏడుపువచ్చిందినాకు. కాని ఏంలాభం. ఎవరు చేసుకున్నది వాళ్ళు అనుభవించక తప్పదుకదా. మొదలు రిజల్ట్సురావడానికి రెండునెలలుపైనుంది. అటువంటిది నెలలు వారాలూ, వారాలూ రోజులు, అయ్యాయి. ఆఖరికి రిజల్ట్సు వచ్చాయి. యూనివర్సిటీ వారికిష్టంలేకో, పేపరులోకాలీలేకో మొత్తంమీదరావు నెంబరుపడలేదు. (నాదిమాత్రంఎలాగోరెండుపార్టులు ప్లూకిందిలెండి) సరే! సెప్టెంబరులో ఇద్దరంకూడా కంప్లీటు అయింది అనిపించాము. అక్కడనుంచీ దర్జాగా మేముయిద్దరం టెన్నిసుఆడడం, ఉదయం 8_30 కి మెయిల్ కి వెళ్ళడం మాడెయిలీ ప్రోగ్రాంలో ముఖ్యమైన అయిటంసుగ చేశాం.

ఈవిధంగా రోజులు, వారాలు నెలలుకూడా గడిచాయి. ఓరోజున రావు మామూలుగానే సూటువేశాడు కాని అధికమేమిటంటే ఓకళ్ళజోడు ధరించి "ఓ 'నెరజాణ'ని చేత్తోపట్టుకున్నాడు. మామూలుగ మెయిలుకి వెళ్ళాం. ఎందుచాతో కాని మారావుదృష్టి లేడీస్ కంపార్టుమెంటుమీదకి వెళ్ళింది. అందులో పాతికేళ్ళపడుచు ఒకతె చంటిపిల్లాడితో.కూర్చొని ఉంది. ఇంకెవ్వరులేరు. ఇంతలో ఎవరో కొంచెం తెలిసినవాడుకనిపిస్తే వాడితో బాతాకాని కొట్టున్నాను నేనుకాని నాచూపంతా రావువేపేఉంది. రావు అటూ ఇటూ బహుజోరుగ తిరుగుతున్నాడు. చివరికా యువతీలలామము "హల్లో! రావుగారూ" అని పిలిచింది. పిలుపు వినబడడం తడవుగా వెనక్కి తిరగడమేమో కాకుండా "ఓహో మణిగారా" అంటూ కంపార్టుమెంటు దగ్గరికి చేరాడు. వారు తరువాత ఏం మాట్లాడుకొన్నారో నాకు వినపడలేదు. కాని చివరికి రైలుకదులుతుండగా ఒళ్ళోఉన్న బాలుడిని చూపుతూ "రావుగారూ! మన ప్రేమలతాకుసుమ మిది గోచూచితిరా" అన్నమాట మాత్రం వినిపించింది. శె ల వు.

## ప్రేమపరీక్ష

పాటమట్ల కృష్ణంరాజు.

'Half yearly examinations లో వ్రాసయారా?'

'నువ్వు అవనిచ్చావుగనుకనా?'

'నేనేం జేశాను ?'

'నువ్వుకాకపోతే మరెవరు?'

'చెప్పకూడదూ ?'

'..............'

'..............'

'..............'

'పోనీలెండి. నామూలాన్నేగదూ?'

'ఉ.........'

'సరే. మళ్ళీవస్తా' నంటూ తనపుస్తకాలు

తీసుకుంది మాసరోజని.

' మళ్ళీవచ్చేదానికి బుక్సెందుకూ ?

' వస్తాగా. ఊఁ వదలండి.' అంటూ విడిపించుక కెళ్ళిపోయింది. నేను నిశ్చేష్టుణ్నై పోయాను. కోపంవస్తే రెండుకసిరేసి పారేస్తుందిగాని ఎప్పుడూ ఇంతఘోర్సు లేదు. ఆట్ట్యాషను చెప్పడమే మాప్రణయానికి కారణమై ఆమెని నాదగ్గర అతిస్వతంత్రింగా చేసి పారేసింది. అందుచేత ఆమెనాకు లొంగవలసింది, నేనే తలొగ్గవలసివచ్చింది. ఇదంతా ప్రేమప్రభావమే సుమండి. ప్రేమ ఎట్టిపనులనైనను చేయించును.

మాసరోజ్‌కు సంతోషంగా వుంటే తనవాణ్ణికూడా సంతోషపెడ్తుంది. కోపంవచ్చిందంటే యిహ చెప్పనక్కర్లా.

పత్రికలంటే ఆమెకూ—నాకూ మహాసరదా అందుచే మాసపత్రికలు వారపత్రికలు, నాటేబిలుమీద లెక్కకు మిక్కిలిగా నుండేవి.

నిముషమొక యుగంలా గడుపుతున్నా. సాయంత్రం 3, 4, 5, కూడాఅయింది. కాని ఆమె రాలేదు తీవ్రమైనకోపం వచ్చిందనుకున్నా. ఆమె మనస్సును నిష్కారణంగా కలతపెట్టానని. విచారించా. ఇంక రాదనుకున్నా. అలాగే ఆలోచిస్తూనిద్రపోయాను.

మూడురోజులనుంచి స్కూలుకు వెళ్ళలా తలనొప్పి, ఫీవరు, అంతులేని దీర్ఘాలోచనలు ఏపనిచేద్దామన్నా విసువుగావుంది. ఏమీతోచదు కాముకునకు మతియుండునా ?

తలుపోరగిలావేసి పడుకున్నా. మధ్యాహ్నం. ఎవరో వస్తున్నట్టు చప్పుడయింది కాని లేవలేకపోయా. ఆమెయక్క.

' అలాపడుకున్నావేం ? ' అంది.

' మూడురోజులబట్టి ఫీవర్ అన్నా. అప్పుడే ఎక్కడనుంచో ఊడిపడ్డట్టు సరోజని వచ్చింది.

' చూడు నీకోసం ఎలా అయిపోయాడో ' అన్నట్టుచూచింది ఆమె యక్క సరోజ్ కేసి. అక్క వెల్లిపోయింది.

ఆవేళ కోపంవచ్చిందికాబోలు. అనిఅన్నాను

వెర్రికోపం వచ్చింది. రావటం మానేశా. ఆ దీగాక నేను రాకపోవటానికి ఒచిన్న కారణం కూడా వుందిలెండి. స్కూల్లో యివ్వాళ కనుక్కుంటే మూడురోజుల బట్టి రావడం లేదన్నారు.

చీకటిపడుతోంది. ఇంటికెళ్ళిపో'

అక్కల్లె. అక్కవుంది. ఇంతిలా సఫర్ అవుతున్నాగాని అలాఅంటారేం ? '

ఏమో! నీమనస్సు—'

ఛా. నేనటువంటిదాన్ని కాను. మీఅనుమానమే కాని !

ఆహా ! ఏమిసుగుణ సంపత్తి. పట్నవు పదుచనేసరికి నెత్తి నోరు బాదుకొనే పల్లెటూరి బ్రూట్సుకి వాళ్ళకేరెక్టరెలా తెలుస్తుంది? ఇంకా ఏముంటుందో వని. పోనీఅలా పడుకో. ఎదురుగా వున్న మంచం చూపించారు.

జరగండి. పరుంటా, నని దగ్గరకుజేరింది. మళ్ళీయీమూడు రోజులకు నవ్వు రావటం ఆదే మొదటిసారి. ఇది మీ ప్రేమపరీక్షండీ అందిపడుకుంటూను. పొద్దున మొహం కడుక్కుంటూంటే, బావఫీవరు పోయిందటే అంది వదిన ఏమీ ఎరగనట్టు.